క్లుప్తంగా

భారీ వర్షం



ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

మణుగూరుటౌన్: మండలంతో పాటు పట్టణంలో సాయంత్రం 5గంటల నుంచి గంటన్నరకు పైగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా భానుడి ప్రకోపానికి, ఓసీల ప్రభావంతో తీవ్ర ఎండకు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్న మండల ప్రజలకు వర్షం కురవడంతో కొంత ఉపశమనం లభించింది. మణుగూరు సీఎస్పీ కాంటా వద్ద ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో పాటు రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఆక్సిజన్ మిషన్లు అందజేత

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులోని సరోజినీ వృద్ధాశ్రమానికి రెండు ఆక్సిజన్ మిషన్లను ఆదివారం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన పీఎల్ రాజు కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధులు వృద్ధాశ్రమాన్ని వృద్ధుల సౌకర్యార్థం సంస్థ తరపున రెండు ఆక్సిజన్ మిషన్లతో పాటు పండ్లను సరోజినీ వృద్ధాశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, ఆశ్రమ నిర్వాహకురాలు సరోజమ్మ పాల్గొన్నారు.

సంతలో అన్నదానం

చర్ల: మండల కేంద్రమైన చర్లలో మీ కోసం మేమున్నాం సహాయక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆదివారం చర్లలో జరిగే వారపు సంతకు వస్తున్న ఆదివాసీల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా 130వ వారం అన్నదానం నిర్వహించారు. సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చిన సుమారు 300 మంది ఆదివాసీలు పాల్గొని భోజనం చేశారు. కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక వనరులను చర్లకు చెందిన మన్నేపులి బ్రహ్మాజీ జ్ఞాపకార్థం ఆయన భార్య జయప్రద, కుమారులు సమకూర్చారు. మేమున్నాం మీకోసం సహాయక కమిటీ చైర్మన్ లయన్ నీలి ప్రకాశ్, కమిటీ సభ్యులు దొడ్డి సూరిబాబు, దొడ్డా ప్రభుదాసు, దొడ్డి రమణారావు, మర్ల ప్రసాద్, కొమరవరపు రవికుమార్, అక్కినేని నెహ్రూ, భద్రం, సొల్లంగి నాగేశ్వరరావు, కోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాయం పరామర్శ

మణుగూరురూరల్: మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం ప్రాంతానికి చెందిన హైదరాబాద్ గాంధీభవన్ టీపీసీసీ కో ఆర్డినేటర్ వార్ రూమ్ ఇన్‌చార్జ్ బొలిశెట్టి భాస్కర్ తల్లి బొలిశెట్టి రాములమ్మ ఇటీవలే మరణించారు. విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం వారి ఇంటికి వెళ్లి రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, పినపాక మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

భద్రాచలంఅర్బన్: గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.18 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బ్రహ్మాచారి మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు వేతనాల చెల్లింపు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు కాపుల రవికుమార్, గద్దం స్వామి, సంతోష్, చెన్నకేశవులు, అనసూర్య, విజయ పాల్గొన్నారు.

నియామకాల్లో అవకాశం కల్పించండి

మణుగూరుటౌన్: సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకాలలో భూ నిర్వాసితులకు, వార్డ్ బాయ్‌లకు, పరుగుపందెంలో అర్హత సాధించిన వారికి న్యాయం చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌కి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కృష్ణంరాజు, గట్టయ్యలు మాట్లాడుతూ.. సింగరేణి సెక్యూరిటీకి అనుబంధంగా ఉన్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల్లో అర్హత కోసం పెట్టిన పరుగు పందెంలో భూ నిర్వాసితులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన భూ నిర్వాసితులకు ప్రభావ ప్రాంత అర్హులకు ఉపాధి కల్పనలో పారదర్శకత వహించాలని కోరారు. ఇతర సమస్యలనూ వినిపించగా.. సానుకూలంగా స్పందించారన్నారు. రాములు పాల్గొన్నారు.

దూరమవుతున్న 'జీరో బిల్లు'

- తగ్గుతున్న గృహజ్యోతి లబ్ధిదారులు
- పెరుగుతున్న విద్యుత్ వినియోగమే కారణం..
- ఏప్రిల్‌లో 2,271 మంది అనర్హులు



లబ్ధిదారులకు జీరో బిల్లును అందజేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు (ఫైల్)

భద్రాచలంఅర్బన్: భద్రాచలం రెవెన్యూ పరిధిలో గృహజ్యోతి వినియోగదారుల సంఖ్య తగ్గుతోంది. ఎండలు తీవ్రంగా పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. దీంతో మార్చితో పోలిస్తే ఏప్రిల్‌లో 200 యూనిట్ల కంటే అధికంగా 1163 మంది విద్యుత్‌ను వాడారు. దీంతో వారంతా ఈ పథకానికి అర్హత కోల్పోయారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, సారపాక 67,643 మంది విద్యుత్ వినియోగదారులు ఉండగా వీరిలో 28,453 మంది అర్హులు ఉండగా జీరో బిల్లు పొందిన వారి సంఖ్య 26,186 మంది ఉన్నారు. మిగిలిన 2,267 మంది 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్‌ను వాడుకున్న వారు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. మార్చిలో లబ్ధిదారులకు సంబంధించిన జీరో బిల్లులను సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు అందించారు. అందుకు గాను రూ. 90,64,354 విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం భరించింది.



మార్చిలో 27,349 మందికి..

మార్చి నెలలో భద్రాచలం రెవెన్యూ పరిధిలో గృహజ్యోతి వినియోగదారుల సంఖ్య 27,349 మంది లబ్ధిదారులకు జీరో బిల్లు రాగా, అదే ఏప్రిల్ నెలలో దీని సంఖ్య తగ్గి 26,186 కి చేరింది. అంటే మార్చి నెలకి ఏప్రిల్ నెలకి 200 యూనిట్లుపై విద్యుత్‌ను వినియోగించిన వారి సంఖ్య 1163 చేరింది. అసలు గృహజ్యోతి లబ్ధిదారులు 28,457 మంది ఉండగా మార్చి నెలలో 27,349 మందికి మాత్రమే జీరో బిల్లు రాగా 1108 మంది 200 యూనిట్ల కంటే ఎక్కువగా విద్యుత్‌ను వినియోగించారు. కాగా మార్చి నెలలో జీరో బిల్లు వచ్చిన లబ్దిదారులకు సంబంధించిన బిల్లును ట్రాన్స్‌కో అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.79,34,546లు చెల్లించింది. అదే విధంగా ఏప్రిల్ నెలలో 26,186 మంది అర్హులకు జీరో బిల్లు వచ్చింది. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌కో సంస్థకు రూ. 90,64,354 చెల్లించింది. మార్చితో పోల్చుకుంటే ఏప్రిల్ నెలలో రూ.11,29,808లు ప్రభుత్వంపై అదనంగా భారం పడింది. మే నెలలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉండడంతో అర్హుల సంఖ్య మరింత తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

పెరిగిన వినియోగం..

భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో మార్చితో పోల్చితే, మే నెలల్లో విద్యుత్ వినియోగం పెరిగింది. పగటి ఉష్ణోగ్రతలు ఇప్పటికే అధిక సంఖ్యలో నమోదు అవుతుండడం, వడ గాలలు సైతం వీస్తుండడం, ఉదయం 10 దాటితే ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. గడిచిన 45 రోజులు, కాగా ఇటీవల మూడు, నాలుగు రోజుల నుంచి వాతావరణంలో కొంత మార్పులు వచ్చి చల్లబడింది. అంతక ముందు ఉష్ణోగ్రతలు తీవ్రంగా నమోదు అయిన కారణంగా ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను నాన్‌స్టాఫ్‌గా వినియోగించారు, ఇప్పటికీ వినియోగిస్తున్నారు. అధికారికి లెక్కల ప్రకారం గత ఏడాది కంటే ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో విద్యుత్ వినియోగం కూడా రెట్టింపు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

పొదుపుగా వాడుకోవాలి..



గృహజ్యోతి కింద లబ్ధి పొందాలంటే వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి. ఎండల తీవ్రత కారణంగా అధికంగా వినియోగించడంతో 200 యూనిట్ల పరిమితి దాటి లబ్ధిదారుల సంఖ్య తగ్గుతోంది, కానీ ప్రభుత్వ రాయితీ సొమ్ము మాత్రం పెరుగుతోంది. లబ్ధిదారులు ప్రభుత్వ రాయితీ పొందాలంటే రోజుకు సగటున 6.67 యూనిట్లు మాత్రమే వినియోగించాలి. అలా వినియోగిస్తే 200 యూనిట్లు నమోదై గృహజ్యోతి పథకం కింద లబ్ధిపొందవచ్చు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి.

– టి.వేణు, ఏడీఈ, విద్యుత్ శాఖ, భద్రాచలం

విద్యుత్ సమస్యపై చర్యలు తీసుకోవాలి



విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పొదెం వీరయ్య

దుమ్ముగూడెం: మండలంలో విద్యుత సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి మండలంలో పలు గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో విద్యుత్ స్తంభాలు, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో విద్యుత్ పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, రానున్న వర్షాకాలం కాబట్టి ప్రతి గ్రామంలో మెయిన్ లైన్లకు అడ్డంగా ఉండే చెట్లు తొలగించి అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, కనుబుద్ది దేవా తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లోడింగ్ ఇవ్వాలి

మణుగూరుటౌన్: స్థానిక లారీలకు బొగ్గు లోడింగ్ ఇవ్వాలని, రోడ్డు మార్గాన బొగ్గు రవాణా పూర్తిగా తగ్గించాలనే సింగరేణి యాజమాన్యం పాలసీ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సత్తుపల్లి స్థానిక లారీ యజమానులు చేస్తున్న ఆందోళనలకు మణుగూరు ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొగ్గు గనుల ఏర్పాటు సమయంలో 40శాతం స్థానిక లారీల ద్వారా బొగ్గు తరలించేందుకు అవకాశం కల్పిస్తామని, ఉపాధికి ఢోకా ఉండదని చెప్పిన సింగరేణి యాజమాన్యం.. ఇప్పుడు లోడింగ్ ఇవ్వకపోవడంతో లారీల కొనుగోలుకు తెచ్చిన అప్పులు తీర్చలేక బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి కిస్తీలు కడుతున్నారన్నారు. సత్తుపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు రోడ్లపై నిరసనలు తెలిపినప్పటికీ ప్రజాప్రతినిధులు, యాజమాన్యం సరైన హామీనివ్వకపోవడంతో మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సంఘీభావం తెలిపామన్నారు. కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, శ్రీను, వెంకన్నబాబు, లాలు, తాత బ్బాయి, అంజయ్య, రామకృష్ణ, మరళి, ఉప్పలయ్య, నాగయ్య శ్రీను తదితరులు ఉన్నారు.



సంఘీభావం తెలుపుతున్న మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బీజేపీ అభ్యర్థి గెలుపునకు ప్రచారం



అశ్వారావుపేట: ప్రచార కరపత్రాలు చూపుతున్న బీజేపీ నాయకులు

భద్రాచలంటౌన్: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం పట్టణంలో నాయకులు, పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడామైదానంలో వాకర్స్‌ను కలిసి కరపత్రాలు, స్టిక్కర్లను ఇచ్చి తమ అమూల్యమైన ఓటును బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణంలోని వైద్యులను, న్యాయవాదులతో పాటు రిటైర్మెంట్ ఉద్యోగస్తులను కలసి మొదటి ప్రధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ త్రినాథ రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రం కామేష్, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్ రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ నిడదవోలు నాగబాబు, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు సూరత్ సుదర్శన్, అల్లాడి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, నారాయణ, ఆవుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఆదివారం అశ్వారావుపేట బీజేపీ కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ అధ్యక్షత నిర్వహించారు. నరేంద్ర మోదీ పథకాలను చూసి పట్టభద్రులంతా ప్రేమేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముసలయ్య, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దేవి తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం, ములకపాడు, అచ్యుతాపురం,నడికుడి గ్రామాలలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉపఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ, నాయకులు జెట్టి వెంకటరాజు, ఆపక శ్రీనివాస్, కారం చిన్నయ్య, తెల్లం చలపతి,కాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగును అప్పగించిన ఆటో డ్రైవర్

అశ్వాపురం: ఆటోలో మరిచిపోయిన బ్యాగును తిరిగి అందజేసి మానవత్వం చాటుకున్నాడు ఓ ఆటో డ్రైవర్. మండల పరిధిలోని నెల్లిపాకబంజర గ్రామానికి చెందిన పాలడుగు నరేష్ హైదరాబాద్ వెళ్లేందుకు శనివారం రాత్రి ఆటోలో అశ్వాపురం వెళ్తున్నాడు. అశ్వాపురంలో ఆటో దిగాక నరేష్ బ్యాగును ఆటోలో మరిచిపోయాడు. ఆటో డ్రైవర్ సాధనపల్లి రాజు ఆదివారం అశ్వాపురం పోలీసుల సహాయంతో బ్యాగును పోలీస్‌స్టేషన్‌లో పాలడుగు నరేష్‌కు అందజేశారు. ఆటో డ్రైవర్ రాజును పోలీసులు, స్థానికులు అభినందించారు.

రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

అశ్వాపురం: వరంగల్–ఖమ్మం–నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు, ప్రశ్నించే గొంతు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ పట్టభద్రులను కోరారు. అశ్వాపురంలో ఆదివారం రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక ఐన రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

లోతువాగుపై వంతెన నిర్మించేనా?



లోతువాగుతో రాకపోకలు నిలిచే తుమ్మలచెరువు-వెంకటాపురం రహదారి

అశ్వాపురం: మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామంలో లోతువాగుపై హైలెవెల్ వంతెన లేక వర్షాకాలంలో రాకపోకలు నిలిచి ఎన్నో ఏళ్లుగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతువాగుపై రూ.5 కోట్లతో వంతెన నిర్మాణానికి గత ప్రభుత్వంలో ఏడాది క్రితం 2023 మే 29న శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి ఏడాది గడిచినా పనులు ప్రారంభం కాలేదు. వంతెన శంకుస్థాపనకే పరిమితమైంది. లోతువాగుపై హైలెవల్ వంతెన నిర్మించాలని గిరిజనులు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు. వర్షాకాలంలో లోతువాగు పొంగి ప్రవహించి తుమ్మలచెరువు, వెంకటాపురం గ్రామ పంచాయతీల్లోని గ్రామాల గిరిజనులు రాకపోకలు నిలిచి ఇబ్బందులు పడతారు. విద్య, వైద్యం కనీస మౌళిక సదుపాయాలు అందక అవస్థలు పడతారు. హైలెవల్ వంతెన నిర్మించాలని ఎన్నో ఏండ్లుగా గిరిజనులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఐటీడీఏ పీఓలకు వినతిపత్రాలు ఇస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా వంతెన నిర్మించడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరై శంకుస్థాపన చేశాక పనులు ప్రారంభించకపోవడమేమిటని, పనులు ప్రారంభం అవుతాయా లేదా అని గిరిజనులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి లోతువాగుపై హైలెవల్ వంతెన నిర్మాణంపై దృష్టి సారించి తమ కష్టాలు తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.

లయన్స్ క్లబ్ వితరణ

మణుగూరురూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు-భానుమతి దంపతుల 45వ వార్షికోత్సవం సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత హరిబాబు దంపతులను లయన్స్ క్లబ్, వాసవిక్లబ్, పట్టణ ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

అనంతరం మండంలోని సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు రూ.10వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అశ్వాపురం మండలంలోని ఆరీఫా అండ్ రోష్నీ వృద్ధాశ్రమానికి అరకింట బియ్యంతో పాటు రూ.10వేలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రదీప్, డాక్టర్ కోలా కృష్ణమోహన్, ప్రణతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాజుల పూర్ణచందర్‌రావు, కార్యదర్శి మీరాహుస్సేన్, జోన్ చైర్‌పర్సన్ డెసిగ్నేట్ ప్రసాద్, కముజు చంద్రమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, దోసపాటి వెంకటేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, దుగ్గి సతీష్‌కుమార్, డాక్టర్ శశిధర్, డాక్టర్ బాలకృష్ణ, శ్రీను, వాసవీ క్లబ్ నుంచి కడవెండి విశ్వనాథగుప్తా, బండారు నరసింహారావు, చిత్తలూరి రమేష్, బొగ్గవరపు అంజలి, మురారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



దమ్మపేటలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అశ్వారావుపేట: మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించారు. గ్రామానికి చెందిన వాంకుడోత్ ప్రకాష్ చెట్టుపై నుంచి కిందపడి చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో జరుగుతున్న జెండా పండుగ వనభోజనాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

దమ్మపేట: మండల పరిధిలోని పట్వారిగూడెం, దమ్మపేట, మందలపల్లి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసిన స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దమ్మపేట గ్రామంలో కొలువైయున్న ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకుని, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దమ్మపేటలో కంటికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందేటి వెంకటేశ్వరరావును పరామర్శించారు. ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఇటీవలే మరణించిన పిల్లి తిరుపతమ్మ, పందేటి జగదాంబల చిత్రపటాలకు పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మందలపల్లి గ్రామంలోని స్థానిక గిరిజన గురుకుల క్రీడా ప్రాంగణంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ పోటీలను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రికెట్ బ్యాట్ చేతబట్టిన ఎమ్మెల్యే, సరదాగా కాసేపు క్రికెట్ ఆడి, ప్రేక్షకులు, అభిమానుల కనువిందు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలపాటి ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకట రామారావు, కే.వీ. సత్యనారాయణ, పగడాల రాంబాబు, చక్కిరాల మల్లేశ్వరరావు, చినబాబు, చిన్నశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

23న నర్సింహస్వామి కల్యాణం

చర్ల: ఈ నెల 23న చర్ల మండలంలోని సుబ్బంపేటలోని ఎదిరగుట్టల సమ్మక్క సారలమ్మల గద్దెలకు సమీపంలో గల లక్ష్మీ నర్సింహస్వామి వారి ఆలయం వద్ద కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు సమ్మక్క సారలమ్మ ఆలయ పూజారి పూనెం సమ్మయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న గురువారం మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

భద్రాచలంఅర్బన్: సమస్త మానవాళి కోసం తన జీవితాంతం పనిచేసిన పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భద్రాచలం సీపీఐ నియోజవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం భద్రాచలం పట్టణంలోని బండారు చందర్‌రావు భవనంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభకి మచ్చ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి.. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బాబు, ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, నాదెండ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు సీతాలక్ష్మి, నకిరేకంటి నాగరాజు, కుంజా శ్రీనివాసరావు, చుక్క మాధవరావు, దేగల మాధవరావు, రామకృష్ణ, దాడిశెట్టి సతీష్ బాబు, కనక శ్రీ, నాగలక్ష్మి, నారాయణ, మురళీకృష్ణ, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, రాయి రాజా, ఆర్.వెంకటాచారి, విప్పర్ల వెంకటేశ్వర్లు, దాసరి సీతారాములు, అబ్దుల్ రహిమాన్ పాల్గొన్నారు.

అశ్వారావుపేట: ఆదర్శం అంటే ఏమిటో ఆచరించి నిజజీవితంతో నిరూపించిన కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య కొనియాడారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని మండల కమిటీ సభ్యులు బండి ఏసు అధ్యక్షతన నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బుడితి చిరంజీవి, మడిపల్లి వెంకటేశ్వరరావు, గద్దం సత్యనారాయణ, నారం అప్పారావు, హమాలీలు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం: పుచ్చలపల్లి సుందరయ్య, యలమంచి సీతారామయ్యలకు నివాళి..

దమ్మపేట: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. సీపీఎం నాయకుల ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.. సీపీఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, సీపీఎం నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పిట్టల అర్జున్, దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీను, చీకటి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: దక్షిణ భారత కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య, సీపీఎం భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన యలమంచి సీతారామయ్యల వర్ధంతులను ఆదివారం లక్ష్మీనగరం గ్రామంలోని యలమంచి సీతారామయ్య స్థూపం వద్ద నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ అధ్యక్షతన వర్ధంతి సభ ఏర్పాటు చేయగా.. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరావు, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్, బొల్లి సత్యనారాయణ, కుమ్మరి కుంట సాంబశివరావు, ఐద్వా నాయకులు కొరసా చిలకమ్మ, సరియం రాజమ్మ, గుడ్ల రాంబాబు, సాయి రెడ్డి, తాళ్ళూరి ఆదినారాయణ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేట: సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గం బాలనర్సయ్య నివాసంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. సుందరయ్య చిత్ర పటానికి బాలనర్సయ్య, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దండి రాములు, బొమ్మరాతి రామయ్య, బొడ్డు రాములు, స్వర్గం రాఘవులు, ఆవుల సుధాకర్, పినికేసి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.